ప్రజాశక్తి
మంగళవారం 15 నవంబర్ 2022 5 విజయనగరం



స్పందనకు 155 వినతులు

ప్రజాశక్తి-విజయనగరం

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందనకు ప్రజల నుండి 155 వినతులు అందాయి. వీటిలో వైద్య శాఖకు 32, డిఆర్‌డిఎకు 17, డిపిఒకు 5, హౌసింగ్‌కు 7, మున్సిపల్ శాఖకు 13అందగా అత్యధికంగా రెవిన్యూ కు సంబంధించి 74 వినతులు ఉన్నాయి. సదరం, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, భూ సమస్యలు, గృహాల కోసం విజ్ఞప్తులు వచ్చాయి. వినతులను కలెక్టర్ సూర్య కుమారి, జె.సి మయూర్ అశోక్, ఉపకలెక్టర్లు సుదర్శన దొర, సూర్యనారాయణ, పద్మావతి స్వీకరించారు.

స్పందన ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం

ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం అందించాలని డిటిసి డిఎస్‌పి ఎం.వీరకుమార్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో వినతులు స్వీకరించారు. అనంతరం డిఎస్‌పి మాట్లాడుతూ బాధితుల సమస్యలు తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రాథమిక స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు

సమీక్షలో డిజిపి కెవి రాజేంద్రనాథ్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి-విజయనగరం

ప్రాథమిక స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు డిజిపి కెవి రాజేంద్రనాథ్ రెడ్డి సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించి, జిల్లాలో నమోదైన కేసులు, నేరాల నియంత్రణకు పోలీసుశాఖ చేపట్టిన చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలపై జరిగే నేరాలు, పోక్సో కేసుల్లో దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కోర్టుల్లో అభియోగ పత్రాలను సకాలంలో దాఖలు చేసి, త్వరితగతినప్రాసిక్యూషను పూర్తయి, నిందితులకు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దొంగతనాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని, పాత నేరస్థులు, జైలు నుండి రిలీజు అయ్యే నేరస్థులపై సెంట్రల్ క్రైం పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న హాట్ స్పాట్లను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో పెట్రోలింగు, బీట్లును, గస్తీని పెంచాలన్నారు. బ్యాంకులు, ఆర్థిక లావాదేవీలు నిర్వహించే సంస్థలు, తాళాలు వేసే ఉన్న ఇండ్లపై నిఘా పెట్టేందుకు డే బీట్లు వేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగే సమస్యలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. మహిళా సంరక్షణ పోలీసుల సహకారంతో క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల ఆధార్ కొత్త తరహా నేరాలు జరుగుతున్నాయని, వాటి నియంత్రణకు కారణాలను అన్వేషించి, చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని, ద్విచక్ర వాహనాలు, ఆటోలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ ఏడాది లోక్ అదాలత్ ద్వారా 2,200 పైబడి కేసులను రాజీ చేయడం ద్వారా 40శాతం కేసులను దర్యాప్తు దశలోనే డిస్పోజ్ చేసిన జిల్లా పోలీసులను రాష్ట్ర డిజిపి అభినందించారు. రవి జ్యూవలరీ షాపులోజరిగిన చోరీని 24గంటల వ్యవధిలోనే ఛేధించడంలో పోలీసులు ప్రతిభను రాష్ట్ర డిజిపి అభినందించారు. ఈ కేసులోప్రతిభ కనబర్చిన అధికారులకు రివార్డులను అందజేసేందుకు చర్యలు చేపట్టాలని ఎస్‌పిని ఆదేశించారు.

జిల్లా ఎస్‌పి ఎం. దీపిక మాట్లాడుతూ - జిల్లాలో నమోదైన కేసులు, వాటి పరిష్కారానికి జిల్లా పోలీసుశాఖ చేపట్టిన చర్యలను, జిల్లాల పునర్విభజనతో జిల్లాలో ఏర్పడిన మార్పులు, శాంతిభద్రతల సమస్యలు, ముఖ్య పండగలకుపవర్ పాయింట్ ప్రెజెంటేషను ద్వారా రాష్ట్ర డిజిపికి వివరించారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు జిల్లా పోలీసుశాఖ చేపడుతున్న చర్యలను, లోన్ యాప్ మోసాలు, దిశ అవగాహన, సైబరు మోసాలు పట్ల అవగాహనకు పలు కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. అంతకు ముందు డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డిని జిల్లా కలెక్టరు ఎ.సూర్యకుమారి, పోలీసు ఉన్నతాధికారులు మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాలు అందజేసారు. జిల్లా పోలీసు కార్యాలయం వద్ద రాష్ట్ర డిజిపితో పాటు శాంతిభద్రతల అదనపు డిజి రవిశంకర్ అయ్యన్నార్, విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎస్. హరికృష్ణ మొక్కలు నాటారు. సమావేశంలో ఎస్ఐబి అదనపు ఎస్‌పి ఎన్.శ్రీదేవీరావు, ఎఆర్ అదనపు ఎస్‌పి ఎం.ఎం.సోల్మన్, డిఎస్‌పిలు ఆర్.శ్రీనివాసరావు, బి.మోహనరావు, ఎల్.మోహనరావు, వీరకుమార్, వెంకటేశ్వర్లు, ఎల్.శేషాద్రి, పలువురు సిఐలు, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

మంచి పుస్తకంతో జీవితంలో మార్పు

గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ సభలో జెడ్‌పి చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు



జ్యోతి వెలిగించి వారోత్సవాలను ప్రారంభిస్తున్న జెడ్‌పి చైర్మన్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయనగరం కోట

మంచి పుస్తకాలు మనిషి జీవితంలో గొప్ప మార్పును తీసుకువస్తాయని జెడ్‌పి ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ప్రతీఒక్కరూ పుస్తక పఠనాన్ని అవవర్చుకోవాలని కోరారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను, స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్‌పి చైర్మన్ మాట్లాడుతూ, పిల్లలకు చదువుతోపాటు సమాజం పట్ల అవగాహన అవసరమని అన్నారు. గొప్పగొప్ప రచయితల రచనల ద్వారా, సమాజం పట్ల, వివిధ అంశాలపట్లా అవగాహన పెంచుకోవచ్చునని అన్నారు. పుస్తకాలు సమాజంలో ఎన్నో మార్పులకు దోహదం చేశాయని పేర్కొన్నారు. పుస్తక పఠనం ప్రతీఒక్కరికీ అవసరమని, మంచి పుస్తకాలను అధ్యయనం చేయడం అలవాటు చేసుకోవాలని కోరారు. గ్రంథాలయాల్లో మరిన్ని మౌలిక వసతులను కల్పించి, మంచి పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రెడ్డి పద్మావతి మాట్లాడుతూ, పిల్లలు టీవీలు, సెల్‌ఫోన్లుకు పరిమితం కాకుండా, పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పెద్దవారు కూడా పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవడమే కాకుండా, పిల్లల్లో పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలని కోరారు.

బాలల దినోత్సవం సందర్భంగా, జిల్లాకు చెందిన బాల క్రీడాకారుడు, స్కేటింగ్‌లో విశేష ప్రతిభ చూపుతున్న సాయి కౌషిక్‌ను జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డిఇఒ కె.వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయసంస్థ కార్యదర్శి ఎన్.లలిత, డాక్టర్ ఎ.గోపాలరావు, పసుమర్తి సన్యాసిరావు తదితర ప్రముఖులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



వేషధారణలతో అలరించిన విద్యార్థినులు

పుస్తకం ..మనిషి జీవితం

పుస్తకం ఒక మనిషి జీవితాన్ని తెలియజేస్తుందని 48వ డివిజన్ కార్పొరేటర్ నడిపిల్లి ఆదినారాయణ అన్నారు. స్థానిక గాజులరేగ శాఖ గ్రంథాలయ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. వారోత్సవాల బ్యానర్‌తో విద్యార్థులు పురవీధుల్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎ.లక్ష్మణరావు, స్థానిక నారాయణ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మొయిద నారాయణరావు, ఇండియన్ ఫ్రీడం ఉపన్యాసకులు డి.గోవిందస్వామి , వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆటలు పోటీలు

విజయనగరం టౌన్ : బాలల దినోత్సవం సందర్భంగా ఆనందగజపతి ఆడిటోరియంలో సాయి ఫౌండేషన్, మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలు సోమవారం ముగిశాయి. ముగింపు వేడుకలకు జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్‌పి బెల్లాన చంద్రశేఖర్ హాజరయ్యారు. చిన్నారులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలను తిలకించారు. అనంతరం జెడ్‌పి చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం ఎన్నడూ లేని విధంగా ఈ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ వి.విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, రేవతి, నగర కార్పొరేటర్లు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

16, 17తేదీల్లో ప్రాంతీయ పాలిటెక్ ఫెస్ట్

- పాల్గొననున్న 22 పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు
- 55 ప్రాజెక్టులు ప్రదర్శన : ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఆశారమణి

ప్రజాశక్తి-విజయనగరం

రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈనెల 16, 17 తేదీల్లో నగరంలోని ఎంఆర్ఎజిఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్ ఫెస్ట్-2022 నిర్వహిస్తున్నట్టు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జె.ఆశారమణి తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడారు. విద్యార్థుల్లో ఆవిష్కరణల సంస్కృతిని మెరుగుపరచడానికి, సాంకేతిక విజ్ఞాన ప్రదర్శనల్లో పాల్గొనే అలవాటును ప్రోత్సహించడానికి సాంకేతిక విద్యాశాఖ ఈ పాలిటెక్ ఫెస్ట్ ను నిర్వహిస్తోందన్నారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని 22 ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు 220 మంది పాల్గొంటున్నారని, సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో 54 ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారని వివరించారు. ఈ ప్రదర్శనల్లో రెండు ఉత్తమ మోడల్‌లను ఎంపికచేసి నగదు బహుమతిగా మొదటి ప్రాజెక్టుకు రూ.25వేలు, 2వ ప్రాజెక్టుకు రూ.10వేలు బహుమతి అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. విజయవాడ లో ఈనెల 24 నుంచి 26వరకు జరిగే రాష్ట్రస్థాయి టెక్ ఫెస్ట్‌లో పాల్గొనే 15ఉత్తమ ప్రాజెక్టులను ఈఫెస్ట్‌లో ఎంపిక చేయనున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీస్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్ హాజరవుతారని వెల్లడించారు. సమావేశంలో చినమేరంగి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.విజయలక్ష్మి, విద్యార్థి వ్యవహారాల సలహాదారు ఎస్‌వి రమణ, ఫెస్ట్ కో-ఆర్డినేటర్ సివి రమణమూర్తి పాల్గొన్నారు.

హెచ్‌ఎంపై పోక్సో కేసు

ప్రజాసంఘాల ధర్నాతో కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి - పార్వతీపురం కలెక్టరేట్

సాలూరు మండలం కురుకుట్టి ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం టి.కృష్ణారావును సస్పెండ్ చేసి, అరెస్టు చేయాలని కోరుతూ విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, గిరిజన సంక్షేమ సంఘం, యువజన సంఘం, గిరిజన విద్యార్థి సంఘం, ఐద్వా, ప్రగతిశీల మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ధర్నాకు స్పందించిన కలెక్టర్ నిశాంత్ కుమార్ కృష్ణారావుపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ కురుకుట్టి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులపై ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నాయకులకు,ఉన్నత అధికారులకు తెలియపర్చారన్నారు. దీంతో హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘాలు వివిధ రూపాల్లో ఆందోళనలు చేశాయన్నారు. విచారణలో విద్యార్థులంతా వాస్తవాలు తెలపడంతో కృష్ణారావుపై పోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు, సిఐటియు నాయకులు

బకాయి వేతనాలు చెల్లించాలి

గ్రీన్ అంబాసిడర్ల ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గ్రీన్ అంబాసిడర్లు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. తమ పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యంపై నినదించారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్లు సంఘం జిల్లా నాయకులు మద్దిల రమణ, వి.లక్ష్మీ మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న 2300 మంది గ్రీన్ అంబాసిడర్లకు నెలలు తరబడి వేతనాలు ఇవ్వడం లేదన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా విధులు నిర్వహిస్తున్న వారికి వేతనాలు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. 9నెలల నుంచి 22నెలలుగా ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదివేలు వేతనం వెంటనే అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పని ముట్లు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సిఐటియు నగర కార్యదర్శి కె.సురేష్, యు ఎస్ రవికుమార్, డి.శ్రీనివాసరావు, జిల్లా వ్యాప్తంగా వచ్చిన గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

నేడు విద్యాశాఖ మంత్రి బొత్స రాక

ప్రజాశక్తి-విజయనగరం

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ మంగళవారం జిల్లాకు వస్తున్నారు. ఉదయం 7గంటలకు జిల్లా కేంద్రంలోని తన నివాసానికి చేరుకుంటారు. ఉదయం 10-30 గంటలకు గరివిడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు విజయనగరంలో బయలుదేరి విశాఖ మీదుగా సాయంత్రం విజయవాడ వెళ్తారు.

3,4తేదీల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభ



మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఎస్ఎఫ్ఐ జిల్లా 30వ మహాసభలు డిసెంబర్ 3,4 తేదీల్లో బొబ్బిలిలో జరగనున్నాయని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ వెంకటేష్, పి.రామ్మోహన్ తెలిపారు. సోమవారం స్థానిక ఎల్‌బిజి భవనం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యా రంగంలో వస్తున్న మార్పులు వల్ల వచ్చే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అనేక ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్నామన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పేద, సామాన్యులకు ప్రభుత్వ ఉచిత విద్యను దూరం చేసే విధంగా జాతీయ విద్యావిధానాన్ని అమలు చేస్తున్నాయన్నారు. ప్రైవేటు విద్యకు పెద్ద పీట వేసి,ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికే సంక్షేమ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యను కాపాడుకోవాల్సిన బాధ్యత సామాజిక బాధ్యత కలిగిన విద్యార్థి సంఘంగా తమపై ఉందన్నారు. ఈ మహాసభలో విద్యా రంగంలో వస్తున్న మార్పులపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. మహాసభలు విజయవంతం చేసేందుకు మేధావులు, విద్యావేత్తలు ఆర్థిక, హార్థిక సహకారాలు అందించాలని వారు కోరారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

డిసిసిబిలో సహకార వారోత్సవాలు


ప్రజాశక్తి-విజయనగరం టౌన్

69వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా సోమవారం డిసిసిబి కార్యాలయం వద్ద వారోత్సవాలు జరిగాయి. డిసిసిబి అధ్యక్షులు వేచలపు వెంకట చినరామునాయుడు పతకావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 75 వసంతాల స్వాతంత్ర్య భారతావనిలో సహకార సంస్థలు చిన్న, సన్నకారు రైతులకు, బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి పాటుపడ్డాయని అన్నారు. జిల్లా సహకార అధికారి పి.రమేష్, సిఇఒ కె.జనార్ధన మాట్లాడుతూ సహకార విశ్వవిద్యాలయం నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో బ్యాంకు జనరల్ మేనేజరు కె.చందరరావు, డిజిఎం సత్యన్నారాయణ, ఉమామహేశ్వరరావు, ఎజిఎంలు బియస్‌యస్ ప్రసాదు, బి.లక్ష్మణరావు, పి. రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కాలువ అలైన్‌మెంట్ పరిశీలలన

ప్రజాశక్తి- గుర్ల, శృంగవరపుకోట

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కాలువ డిజైన్లు మార్చి రైతులకు కలిగే నష్టాన్ని తగ్గించాలని రైతులు, రైతు సంఘం నాయకులు అధికారులకు ప్రజా ప్రతినిధులకు తమ గోడును వివరించిన విషయం తెలిసిందే. దీంతో సోమవారం సంబంధిత సూపరింటెండెంట్ ఇంజినీర్ బి. ఏసుబాబు, ఇఇ ఎ. ఉమేష్ కుమార్, సిబ్బందితో కలసి కాలువ అలైన్‌మెంట్ మార్పు కోసం సాధ్య, అసాధ్యాలను గుర్ల మండలం కొండగండ్రేడు నుండి ఎస్ కోట మండలం వరకు కాలువ అలైన్‌మెంట్‌ను పరిశీలించారు. గత నెలలో మండలంలోని ఫకీరు కిత్తలిలో గ్రామ సభను నిర్వహించారు. అధికారులు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహించారు. దీంతో రైతులు, రైతు సంఘం నాయకులు అధికారులను, మంత్రి బొత్స సత్యనారాయణ ను కలసి కాలువ అలైన్‌మెంట్‌లో కొన్ని లోపాలు జరిగాయని వివరించారు. రియల్ ఎస్టేట్ భూములను, లేఔట్ భూములను తప్పిస్తూ కాలువను డిజైన్ చేసారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అధికారులు సోమవారం పరిశీలినకు వచ్చారు. వీరితో రైతులు, రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ గజపతినగరం నుండి వచ్చే ఈ కాలువను రంగుపురం గ్రామం పై నుంచి గాంధీ సాగరానికి కలిపితే రైతులకు నష్టం తగ్గడంతో పాటు ప్రభుత్వానికి ఖర్చు తగ్గుతుందని అధికారులకు తెలిపారు. ఇప్పటికే తోటపల్లి కాలువకు భూములు కోల్పోయామని, మళ్లీ భూములు కోల్పోతే తామంతా నిరాశ్రయులమవుతామని రైతులు అధికారులకు విన్నవించుకున్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బుద్ధరాజు రాంబాబు, బిజె నాయుడు, ఎస్‌కోట నాయకులు జగన్, మద్దిల రమణ, ఫకీరు కిట్టాలి, కొండగండ్రేడు భూ నిర్వాసిత రైతులు, అధికారులు పాల్గొన్నారు.



అధికారులకు సమస్యలు వివరిస్తున్న రైతు సంఘం నాయకులు రాంబాబు

పాఠశాలల్లో పుస్తకాల క్లబ్‌లు : కలెక్టర్



వారోత్సవాల సభలో మాట్లాడుతున్న కలెక్టర్ సూర్యకుమారి

ప్రజాశక్తి-విజయనగరం

విద్యార్థులంతా పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని కలెక్టర్ ఎ.సూర్యకుమారి పిలుపునిచ్చారు. పుస్తకాలు జ్ఞాన సముపార్జనకు సోపానాలని పేర్కొన్నారు. స్థానిక అయ్యప్పనగర్‌లోని ఎపి మోడల్ స్కూలులో సోమవారం నిర్వహించిన 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి పుస్తకాలు ఒక మార్గమని సూచించారు. కాల్పానికి సాహిత్యం కంటే, మహనీయుల జీవిత చరిత్రలు, వారు రాసిన పుస్తకాలు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన అంశాలను అధ్యయనం చేయాలని సూచించారు. పుస్తకాలు చదివి ఆనందించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. పుస్తకాలను చదవడం ద్వారా భాషా పరిజ్ఞానం, సజనాత్మకత కూడా అలవడుతుందని అన్నారు. పాఠశాలల్లో పుస్తకాల క్లబ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ విద్యార్థి 10తరగతికి వచ్చేటపుటికే స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, దానిని సాధించేవిధంగా విద్యాప్రణాళికను రూపొందించు కోవాలని కలెక్టర్ సూచించారు.

డిఇఒ కె.వెంకటేశ్వ్రరావు మాట్లాడుతూ ప్రతిరోజూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, కొత్త అంశాలను తెలుసుకోవడమే కాకుండా, కొత్తకొత్త పదాలను నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎన్.లలిత, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రుక్సానా సుల్తానా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విలీన కేంద్రాలకు తాత్కాలిక సూపర్‌వైజర్లు

ఇటీవల ప్రభుత్వ నిబంధనల మేరకు మెర్జ్ చేసిన అంగన్వాడీ కేంద్రాలలో సూపర్‌వైజర్ పోస్టులను సర్దుబాటు ద్వారా తాత్కాలికంగా నియమించినట్లు కలెక్టర్ సూర్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తాత్కాలిక సూపర్వైజర్ గ్రేడ్ 2 నియామకాలు నవంబర్ 1న ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు విలీనమైన అంగన్వాడీ సెంటర్లలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలలో ఉన్నత విద్యఅర్హత ప్రాతిపదికన ఎంపిక చేపట్టినట్లు తెలిపారు. వారికి రూ. 5వేలు అలవెన్సు రూపంలో చెల్లిస్తామని పేర్కొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యతని ఐసిడిఎస్ పీడీ బి.శాంతకుమారి అన్నారు. అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా బాలల హక్కుల వారోత్సవాలను జిల్లా ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్ గ్రూప్ ఆధ్వర్యంలో మంగళవారం ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 'సమానత్వం సమ్మిళితం బాలల అందరికీ అందిద్దాం!' అనే గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం పీడీ మాట్లాడుతూ వివక్ష లేకుండా బాలలు అందరికీ బాలల హక్కులను అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. చైల్డ్ రైట్స్ ఫోరమ్ జిల్లా చైర్మన్ పి. చిట్టిబాబు మాట్లాడుతూ బాలల హక్కులపై విస్తతమైన అవగాహన కల్పించాలని అన్నారు. బాలల హక్కులపై నవంబర్ 14 నుండి 20వరకు డస్టర్ చైల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలను జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ అరసవిల్లి నాయుడు, శిశు గృహ మేనేజర్, సమాజ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ కోఆర్డినేటర్ కె.వరలక్ష్మి, డిబిఎస్ యు సంస్థ ప్రతినిధి పి.శివప్రసాద్, పారా సంస్థ కో ఆర్డినేటర్స్ ఎన్ వరప్రసాద్ ఆశా సంస్థ అధ్యక్షులు బొంగా భానుమూర్తి , యజ్ఞల విద్యాసాగర్ పాల్గొన్నారు.

విజయనగరం అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి తోటపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులంతా దేశ నాయకులంతా వేషధారణలతో అలరించారు. నెహ్రూ చిత్రపటానికి ప్రీ స్కూలు చిన్నారులతో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనురాధ పూలమాలలు వేయించారు. నెహ్రూ గొప్పతనాన్ని చిన్నారులకు వివరించారు. కార్యక్రమంలో కార్యకర్తలు మంగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఐసిడిఎస్ పీడీ, చైల్డ్‌రైట్స్ ఫోరం జిల్లా చైర్మన్ చిట్టిబాబు తదితరులు

పారిశుద్ధ్యం మెరుగుకు బృందాలు

విజయనగరం టౌన్ : నగరంలో పారిశుద్ధ్య మెరుగుదలకు ప్రత్యేక బృందాలతో చర్యలు చేపట్టినట్లు కమిషనర్ ఆర్. శ్రీరాములునాయుడు తెలిపారు. సర్కిళ్ల వారీగా నగరంలోని డివిజన్లను ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాలలో మొత్తం 230 మంది ప్రత్యేక పనివారితో పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరం చేస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా కాలువలను శుభ్రం చేయడం, నీటి నిల్వలు లేకుండా చూడడం, దోమల వృద్ధి కేంద్రాలను నాశనం చేయడం వంటి పనులు చేపడుతున్నామన్నారు.

దర్యాప్తు చేయాలి


న్యాయం చేయమంటున్న సుశీల

బొబ్బిలి : పట్టణ ఐసిడిఎస్ ప్రాజెక్టులో సూపర్ వైజర్ల నియామకం లో జరిగిన అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేసి న్యాయం చేయాలని అంగన్వాడీ కార్యకర్త మూడడ్ల సుశీల కోరారు. తనకు పిజి విద్యార్హత ఉన్న తనకు సూపర్ వైజర్ పోస్టు ఇవ్వకుండా డిగ్రీ విద్యార్హత ఉన్న అంగన్వాడీ కార్యకర్తకు ఇచ్చారన్నారు. జిల్లా అధికారులు స్పందించి సమగ్ర దర్యాప్తు చేసి న్యాయం చేయాలని కోరారు.

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి - బొబ్బిలి

పట్టణంలోని 21,30 వ వార్డు నాయుడు కాలనీ, శ్రీ రామ నగర్ కాలనీలో గత కొన్నేళ్లుగా నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మెన్ సావు వెంకట మురళీ కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి పెద్దపీట వేసిందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పలు రోడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రణాళిక ప్రకారం అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో 28వ వార్డ్ కౌన్సిలర్ పాలవలస ఉమాశంకర్ రావు, వైసిపి నాయకులు వాడపల్లి మనోజ్ కుమార్, దిబ్బ గోపాల్, మున్సిపల్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహాసభలు విజయవంతం చేయండి

వంగర : ఈ నెల 20,21 తేదీల్లో ఎస్.కోటలో జరగనున్న సిఐటియు జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్. రామమూర్తి నాయుడు కోరారు. మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ రాజాంలో సోమవారం ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా 10వ మహాసభకు కార్మిక వర్గమంతా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజేష్, అప్పలరాజు, కృష్ణ, గిరి, అనిల్ కుమార్, సోమేశ్, దాసు, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రం పరిశీలన

నెల్లిమర్ల : స్థానిక భవిత కేంద్రాన్ని ఎంపిడిఒ జి. గిరిబాల సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఫిజియోథెరపీ, పిల్లలకు అందిస్తున్న సేవలు, రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు పిల్లలకు భవిత కేంద్రంలో విద్యతో బాటు, ఆరోగ్య పరమైన సేవలు అందిస్తున్న నేపథ్యంలో తల్లిదండ్రులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్‌టి బి. అప్పల నాయుడు పాల్గొన్నారు.



జగనన్న కాలనీను పరిశీలించి మాట్లాడుతున్న లోకం మాధవి

జగనన్న ఇళ్లంటే కన్నీళ్లే

భోగాపురం : జగనన్న ఇళ్లంటే కన్నీళ్లేనని జనసేన నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ లోకం మాధవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న జగనన్న కాలనీలను ఆమె పరిశీలించారు. మండల కేంద్రంలో ఉన్న ప్రజలను జగనన్న కాలనీలు పేరిట ఊరికి సుమారు రెండు కిలోమీటర్ల దూరానికి తరలించారని విమర్శించారు. తాగడానికి ఉప్పునీరు లభ్యమయ్యే ముంపు ప్రాంతాన్ని ఒక రైతు కుటుంబం వద్ద నుంచి లాక్కొని వివాదంలోకి నెట్టి ఇప్పుడు కోర్టు స్టే విధించేలా చేశారని ఆరోపించారు. కాగా అర్హులైన వారి కంటే అనర్హులకే అధికంగా ఇల్లు పట్టాలు ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పల్ల రాంబాబు, పిడుగు జోగారావు, వెంకట్రావు, శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలు

భోగాపురం: స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో ఈ నెల 15న నియోజకవర్గం క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గం క్రికెట్ పోటీల ఇంచార్జి లీలా కృష్ణ తెలిపారు. రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న సీఎం ప్రైజ్ మనీ టోర్నమెంట్‌కు సంబంధించి నెల్లిమర్ల నియోజకవర్గం క్రీడాకారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. 17 సంవత్సరాలు దాటిన బాలురు మాత్రమే అర్హులని, ఎంపికకు వచ్చు క్రీడాకారులు తెల్లని దుస్తులు, సొంత కిట్ ఆధార్ కార్డ్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో హాజరుకావాలని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడలు నిర్వహణపై ఎంపిడిఒ డి. బంగారయ్యతో వ్యాయామ ఉపాధ్యాయులు చర్చించారు.

ఆర్‌టిసి డిపోను సందర్శించిన చైర్‌పర్సన్


డిపోను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ బంగారమ్మ

శృంగవరపుకోట : పట్టణంలోని ఆర్‌టిసి డిపోను జోన్ 1ను జోనల్ చైర్‌పర్సన్ గదల బంగారమ్మ సోమవారం సందర్శించారు. ఇందులో భాగంగా డిపోలోని అన్ని సెక్షన్లు పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం డిపో మేనేజర్ కె. రమేష్ ఆధ్వర్యంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్, ట్రాఫిక్, సెక్యూరిటీ, గ్యారేజీ, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండో వైద్యాధికారి బాధ్యతల స్వీకరణ



గజపతినగరం : మరుపల్లి పి.హెచ్.సిలో రెండవ వైద్యాధికారిగా సివిల్ అసిస్టెంట్ సర్జన్ అనూజ్ కుమార్‌రాయ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ పి.హెచ్.సిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. వైద్యాధికారి సాయి కృష్ణారెడ్డి, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం

వేపాడ : స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపిడిఒ బిఎస్‌కె పట్నాయక్ డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో పాటు మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రాథమిక వైద్యాధికారి, గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, అంగన్‌వాడి కార్యకర్తలు, పిఆర్‌జెఇ, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ, హౌసింగ్ ఎఇ, ఎపిఒ, ఎపిఎంల పరిధిలో శాఖాపరమైన పనులు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

సచివాలయంలో ఎంపిపి సమీక్ష

వేపాడ : మండలంలోని సింగరాయి సచివాలయంలో సిబ్బందితో సోమవారం ఎంపిపి దొగ్గ సత్యవంతుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. శాఖా పరంగా సిబ్బంది చేపట్టిన పనులపై విడివిడిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి అడపా ఈశ్వరరావు, గ్రామ సర్పంచ్ ఎన్ వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శి కన్నంనాయుడుతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


సచివాలయాన్ని పరిశీలిస్తున్న ఎంపిపి దొగ్గ సత్యవంతుడు

ఘనంగా బాలల దినోత్సవం

ప్రజాశక్తి - విలేకర్లు

జిల్లా వ్యాప్తంగా పలు విద్యాసంస్థల్లో సోమవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దేశ నాయకుల వేషధారణలతో విద్యార్థులు అలరించారు.

నెల్లిమర్ల : బాలల దినోత్సవం సంబరాలు సోమవారం స్థానిక శ్రీఆదిత్య విద్యాలయం, చిన్నమాంబ సేవ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. అనంతరం విజేతలకు చిన్నమాంబ సేవా యువజన సంఘం సంస్థ అధ్యక్షులు డాక్టర్ వి. సూరిబాబు పాఠశాల కరస్పాండెంట్ వి. అమృత చేతుల మీదగా బహుమతులు అందజేశారు.

బాలల హక్కులపై అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయాధికారి సేవా సంస్థ కార్యదర్శి బి. హెచ్.వి.లక్ష్మీ కుమారి అన్నారు. స్థానిక కెజిబిలో జరిగిన బాలల దినోత్సవ వేడుకుల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆమె వెంట ఎంఇఒ కృష్ణారావు, నేచర్ చైల్డ్ లైన్ మేనేజర్ జి.కె. దుర్గ, ప్యానల్ అడ్వకేట్ వి.శ్రీదేవి, కెజిబివి ప్రిన్సిపాల్ బి. ఉమా తదితరులు పాల్గొన్నారు.

లక్కవరపుకోట: పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మండలంలోని పలు పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. రంగాపురం గ్రామపంచాయతీ శివారులో ఉన్న జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ వెనకబడిన తరగతుల బాలికల గురుకుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యు విజయకుమార్, ఉపాధ్యాయులు



నెల్లిమర్ల: హుమతులు అందిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి



విజయనగరం: గాయత్రీ పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా ఏపీ మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల, ఎల్ కోట, చందులూరు, కొట్యాడ, గొల్జాం వంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

శృంగవరపుకోట: మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవాన్ని ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బి జయ, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సత్యనారాయణ, అప్పయకచమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేపాడ : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలుర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

దత్తిరాజేరు: దత్తి గ్రామంలో రూరల్ డవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ (ఆర్‌డిడబ్ల్యుఎస్) సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సంస్థ డైరెక్టర్ ఊహ మహంతి బాలల హక్కులు, వాటి ప్రాధాన్యత గూర్చి బాలికలకు అవగాహనా కల్పించారు. ఈ కార్యాక్రమంలో సంస్థ కార్యదర్శి డాక్టర్ సురేష్ మహంతి, సంస్థ సిబ్బంది, పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : నగరంలోని పలు ప్రయివేటు పాఠశాలల్లో సోమవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులంతా వివిధ వేషదారణలతో పాఠశాలల్లో సందడి చేశారు. సన్ స్కూల్ లో పాఠశాల డైరెక్టర్ యమ్. అనిల్ కుమార్ విద్యార్థులను ఉద్దేశిస్తూ క్రీడల వల్ల మానసిక ఆనందాన్ని పొందవచ్చునని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సి.రవీంద్ర మాట్లాడారు. విద్యార్థులు చేసిన మార్చ్ ఫాస్ట్ , జుంబాడాన్స్, హులా హుప్, ఏరోబిక్స్, పిరమిడ్ వంటి విన్యాసాలు అందరినీ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి మెడల్స్ అందజేశారు.

తోటపాలెం గాయత్రి హైస్కూలులో ..బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల డైరెక్టర్లు ఎ.ఆదినారాయణ, నరేంద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాలలో..

శ్రీచైతన్య పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రాంతీయ సంచాలకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆటపాటలు, ఆనందోత్సాహాలతో గడిపే బాల్యం భవిష్యత్తులో విద్యార్థి ఉత్తమ పౌరునిగా ఎదిగేందుకు దోహదపతాయని అన్నారు. కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, ఐసిడిఎస్ పీడీ శాంతకుమారి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, వన్‌టౌన్ సిఐ బి.వెంకటరావు, సిఆర్‌పిఎఫ్ జిల్లా అధ్యక్షులు సత్తిరెడ్డి తదితరులు అతిథులుగా పాల్గొనగా, ప్రిన్సిపల్ శ్రీధర్‌బాబు, డీన్లు సాయి కిశోర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గురజాడ స్కూలులో..బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులంతా వివిధ వేషధారణలతో అలరించారు. క్రీడాపోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూలు కరస్పాండెంట్ ఎం.స్వరూప


గురజాడ పాఠశాలలో వివిధ వేషధారణలో పిల్లలు



సన్ స్కూల్లో విజేతలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మాట్లాడుతూ చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలను, జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం పూడి శేఖర్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొబ్బిలిరూరల్ : బాలలు దేశానికి సంపద లాంటి వారని నారాయనప్పవలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె సి రాజు అన్నారు. సోమవారం పాఠశాలలో నెహ్రూ జయంతిని నిర్వహించారు. ముందుగా నెహ్రు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు విద్యార్థులు నెహ్రు చిత్ర పటాలతో ప్రదర్శన నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలను రోగ్యవంతులుగా, విజ్ఞాన వంతులగా తీర్చిదిద్దటమే మన బాధ్యతని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయనగరం కోట : బాలల సంక్షేమానికి నిరంతరం కృషి చేసిన మహనీయుడు నెహ్రూ అని మొయిలి ఆదినారాయణ తెలిపారు. గాజులరేగ నారాయణ పబ్లిక్ స్కూల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి విద్యార్థులు ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో...

దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ప్రధానమంత్రి నెహ్రూకు దక్కుతుందని డిసిసి అధ్యక్షులు సరగడ రమేష్‌కుమార్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షరీఫ్, సూరిబాబు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

జిల్లా పరిషత్తు చైర్మన్, ఎమ్‌పి

ప్రజాశక్తి- మెరక ముడిదాం

విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం మండలంలోని గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన నియోజకవర్గ ఎస్‌జిఎఫ్ గేమ్స్ సెలక్షన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. బాలల దినోత్సవంలో భాగంగా సమావేశం ప్రాంగణంలో నెహ్రు చిత్ర పటానికి జిల్లా పరిషత్తు చైర్మన్, ఎంపి, ఎంపిపి తాడ్డి కృష్ణవేణి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ హై స్కూల్ స్థాయి నుండే విద్యార్థులు క్రీడా పోటిల్లో పాల్గొనేందుకు ఇటువంటి క్రీడా పోటీలు దోహదపడతాయన్నారు. జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో సిఎం కప్ పేరుతో క్రీడా పోటీలను నిర్వహించి విద్యార్థులకు క్రీడల పట్ల ప్రోత్సాహిస్తున్నారన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు తీసుకొచ్చిన వారికి ఆర్థికంగా అన్ని రకాల ప్రోత్సాహకారాలు అంద జేస్తున్నామని గుర్తు చేశారు. వెయిట్ లిఫ్టింగ్‌లో పథకం పొందిన కొండ వెలగాడ విద్యార్థికి రూ.లక్ష,


మెరకముడిదాం: మాట్లాడుతున్న జిల్లా పరిషత్తు చైర్మన్

స్కేటింగ్‌లో భార్గి లోవలో పథకం పొందిన వారికి రూ.3 లక్షలు జిల్లా స్థాయిలో ఇచ్చామని చెప్పారు. విద్యార్థులు తమలో వున్న క్రీడ నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, జెడ్‌పిటిసి సీర అప్పల నాయుడు, గరివిడి జెడ్ పిటిసి వాకాడ శ్రీను, చీపురుపల్లి ఎంపిపి ఇప్పిలి వెంకట నరసమ్మ, ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీను, మండల నాయకులు ఎస్‌వి రమణరాజు, తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల మోతిలాల్ నాయుడు, కోట్ల వెంకటరావు, పప్పుల కృష్ణమూర్తి, కెఎస్ఆర్కే ప్రసాద్, పప్పుల గ్రహణేశ్వరరావు, ఎంపిడివో పి. రామకృష్ణ, ఎంఇఒ పి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

నూతన భవనాలు ప్రారంభం

కొత్తవలస: మండలంలోని ముసిరాం గ్రామంలో రూ.62 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, రైతు భరోసా కేంద్రాలను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో లక్ష ఇల్లు ఇస్తే పవన్ కళ్యాణ్ వచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. టిడిపి, జనసేన పార్టీ తప్పుడు ప్రచారం ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, ఎంపిపి నీలంశెట్టీ గోపమ్మ, జెడ్‌పిటిసి నెక్కల శ్రీదేవి, డిసిసిబి చైర్మన్ వేచలపు చినరాము నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు ఓబ్బిన నాయుడు, సర్పంచ్ చింతల రాములమ్మ, ఓబ్బిన వరలక్ష్మి, ఎంపిడిఒ వై.పద్మజ, పిఆర్‌డిఇ వెంకట నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

20న రాష్ట్ర స్థాయి బాలోత్సవ్ కళా ప్రదర్శన

బొబ్బిలి : జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, డిపార్టుమెంట్ ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20న రాష్ట్రస్థాయి బాలోత్సవ్ కళా ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ డిఇఒ ఎన్.తిరుపతినాయుడు తెలిపారు. స్థానిక రాజా కళాశాల లో సోమవారం ఆయన మాట్లాడుతూ ఉత్సాహవంతులైన ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల పాఠశాల ప్ర ధానోపాధ్యాయులు కళా ప్రతిభ కలిగిన తమ విద్యార్థులను పంపాలని కోరారు. నిర్వాహకులు విజయ మోహన్ రావు మాట్లాడుతూ స్థానిక కళాభారతి ఆధ్వర్యంలో ఉదయం తొమ్మిది నుంచి 12 వరకు ఈ ప్రదర్శనలు ఉంటాయన్నారు. పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు, బహుమతులు అందజేస్తామన్నారు. జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం, మండల విద్యాశాఖ అధికారుల సహకారంతో జరిగే ఈ బాలల ప్రదర్శనలకు ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.

గ్రంథాలయాలు విజయ భాండాగారాలు

ప్రజాశక్తి - నెల్లిమర్ల

గ్రంథాలయాలు విజయ భాండాగగరాలని వాటిని వినియోగించుకోవాలని నగర పంచాయతి చైర్‌పర్సన్ బంగారు సరోజినీ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహుకులు పి. లక్ష్మీ, బిసి, ఎస్‌టి పాఠశాలల ప్రిన్సిపాల్ కె. ఈశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట: ఈ నెల 20వ తేదీ వరకు జరిగే 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శాఖ గ్రంథాలయ అధికారిని బి లక్ష్మి ఆధ్వర్యంలో హెచ్.సి. బొబ్బిలి శ్రీనివాసరావు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో స్కూల్స్ విద్యార్థిని, విద్యార్థుల కు మహిళలకు వివిధ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఇందులో గెలిపొందిన వారికి ఈ నెల 20వ తేదీన బహుమతులు అందజేస్తామన్నారు.



నెల్లిమర్ల: నెహ్రూ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న పంచాయతీ చైర్‌పర్సన్ సరోజిని



డెంకాడ: ఎంవిజిఆర్‌లో మాట్లాడుతున్న జెఎన్‌టియు రిజిస్ట్రార్ స్వామినాయుడు

గుర్ల: స్థానిక శాఖ గ్రంథాలయంలో సోమవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఎంపిటిసి సతివాడ సీతారామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ విద్యార్థులు, యువత గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయ అధికారి పి. రామారావు, మండల చెకుముకి కన్వీనర్ ఈశ్వరరావు, ఉపాధ్యాయులు, పిల్లలు, లైబ్రరీ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

వేపాడ : స్థానిక శాఖా గ్రంథాలయంలో 55వ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ ఉపాధ్యాయుడు ఎస్ సోమనాయుడు ఆధ్వర్యంలో ఈ వేడుకలను చేపట్టారు. ఎంపిటిసి గాడి గంగ తల్లి, జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు వల్లి పాల్గొన్నారు.

పూసపాటిరేగ : మండలంలోని పూసపాటిరేగ, రెల్లివలస, కుమిలి శాఖల్లో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పూసపాటిరేగ సర్పంచ్ టొంపల సీతారాం మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలన్నారు. విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలను అందుబాటులో ఉంచి ఉపాధి కల్పనకు ఉపయోగపడుతున్నాయన్నారు. గ్రంథాలయ నిర్వాహకుడు పి. నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయన్నారు. నవంబర్ 14 నుండి 20 తేదివకూ జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మహంతి జనార్ధనరావు, జెడ్పి పాఠశాల హెచ్ఎం ఎం. శంకరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డెంకాడ: సామాజిక మాధ్యమాల్లో విలువైన సమయాన్ని వృథా చేయకుండా విద్యా ప్రమాణాలను పెంపొందిచుకోవడానికి లెర్నింగ్ సెంటర్‌ను వినియోగించుకోవాలని జెఎన్‌టియు రిజిస్ట్రార్ డాక్టర్ స్వామినాయుడు అన్నారు. ఎంవిజిఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెవిఎల్ రాజు విద్యార్థులు పాల్గొన్నారు.


పూసపాటిరేగ: మాట్లాడుతున్న నిర్వాహకులు

క్రీడల్లో మిమ్స్ వైద్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - నెల్లిమర్ల

ఇంటర్ మెడికల్ కాలేజీ క్రీడా పోటీల్లో మిమ్స్ వైద్య విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. సోమవారం ఏలూరు ఆశ్రమ మెడికల్ కాలేజీలో జరిగిన ఇంటర్ మెడికల్ కాలేజీ క్రీడా పోటీల్లో మిమ్స్ వైద్య విద్యార్థులు ప్రతిభ కనబర్చి వాలీ బాల్ పోటీలో ద్వితీయ, బాల్ బ్యాడ్మింటన్ టోర్నీలో తృతీయ స్థానం సాధించారు. ఈ నెల 10 నుంచి 11వరకు ఏలూరు ఆశ్రమ మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ మెడికల్ కాలేజీ క్రీడా పోటీల్లో డాక్టర్ వైఎస్‌ఆర్‌హెల్త్ యూనివర్సిటీ తరపున 30 కళాశాలలు పోటీల్లో పాల్గొనగా మిమ్స్ వైద్య విద్యార్థులు ప్రతిభ కనబర్చి వాలీ బాల్, బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పతాకాలు సాధించినట్లు పిడి కళా వెంకట్రావు తెలిపారు. ఈ సంధర్భంగా విద్యార్థులను మిమ్స్ చైర్మన్ అల్లూరి సత్యనారాయణ రాజు, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ప్రవీణ్ వర్మ, లైఫ్ ట్రస్టీ రామకృష్ణరాజు, డీన్ డాక్టర్ సి.హెచ్.లక్ష్మీ కుమార్, మెడికల్ డైరక్టర్ డాక్టర్ రఘురాం, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ వేణు గోపాలరావు, మెడికల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు, స్పోర్ట్స్ ఇంఛార్జి డాక్టర్ సచ్చిదానంద మూర్తి, మిమ్స్ పరి పాలనాధికారి (ఏఓ) పెనుమత్స గోపాల కృష్ణంరాజు అభినందించారు.


క్రీడాకారులను అభినందిస్తున్న మిమ్స్ యాజమాన్యం

తహశీల్దార్‌పై క్రమశిక్షణ చర్యలు : డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి- మెంటాడ

తహశీల్దార్ ఆదిబాబు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహారించడంపై మంత్రి రాజన్నదొర ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం కైలాం, అమరాయివలస గ్రామాల్లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, వైసిపి నాయకులు లెంక రత్నాకర్ నాయుడు, కైలాం, అమరాయివలస సర్పంచ్‌లు గండి శ్యామలాదేవి, వై అప్పన్న, ఎంపిడిఒ పి. త్రివిక్రమ్ రావు, హౌసింగ్ ఎఇ డేవిడ్ ప్రసన్న కుమార్, రక్షిత మంచినీటి పథకం ఎఇ శివబాబు, వెలుగు ఎపిఎం దేవుడుబాబు, మెంటాడ పిఎసిఎస్ అధ్యక్షుడు తాడ్డి రామచంద్రరావు, చల్లపేట ఎంపిటిసి సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

అక్కివరంలో గడప గడపకు..

డెంకాడ: మండలంలోని అక్కివరంలో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. జగన్‌ను మరోసారి గెలిపిస్తేనే సంక్షేమ పథకాలుంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపిపి తమ్మినాయుడు, ఏఎంసి వైస్ చైర్మన్ చింతపల్లి రామూర్తి, రాష్ట్ర డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మెంటాడ: కైలాంలో పర్యటిస్తున్న డిప్యూటీ సిఎం రాజన్నదొర